
మంథని మండలం వెంకటాపూర్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న పుట్ట మధు


ముత్తారం: పోలింగ్ కేంద్రం వద్ద అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది


ఫర్టిలైజర్‌సిటీ : పోలింగ్ బూత్ వద్ద ఏసీపీ శ్రీనివాస్‌రావు పర్యవేక్షణ

# పోలింగ్ ప్రశాంతం


పెద్దపల్లి కమాన్: కొత్తపల్లిలో పోలింగ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్


పెద్దపల్లి కమాన్: సబ్బితంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న మహిళలు


మంథని : ఎక్లాస్‌పూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను సముదాయిస్తున్న పోలీసులు


రామగిరి : బేగంపేట పోలింగ్ కేంద్రంలో ఓటర్ల క్యూ

- **అక్కడక్కడా చెదురు మదురు సంఘటనలు**
- **ముత్తారం మండలం ఖమ్మంపల్లి 260 పోలింగ్ స్టేషన్లో మొరాయించిన ఈవీఎంలు**
- **జిల్లాలో 69.04శాతం**
- **మొత్తం ఓటర్లు 7,11,727మంది..**
- **ఓటు హక్కు వినియోగించుకున్నది 000మంది**
- **మంథనిలో అత్యధికంగా 74.12శాతం**
- **రామగుండంలో 67.21శాతం**
- **పెద్దపల్లిలో అత్యల్పంగా 67.01శాతం**


ముత్తారం : ఓటు వేసేందుకు పారుపల్లికి కాలినడకన వస్తున్న శాత్రాజ్‌పల్లి గ్రామస్తులు


జ్యోతినగర్ : ఎన్టీపీసీ రావూస్ స్కూల్లో ఓటర్లు,

పెద్దపల్లి, నవంబర్ 30(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా గురువారం అసెంబ్లీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్దపల్లి, రామగుండం, మంథనిలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ పెద్దపల్లి, రామగుండంలో 5 గంటలు, మంథనిలో 4 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా చెదురుమొదురు ఘటనలు మినహా అంతా సాఫీగా సాగింది. జిల్లాలో 7, 11, 727మంది ఓటర్లు ఉండగా.. 61మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 838 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మొత్తంగా 000మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా మంథని నియోజకవర్గంలో 74.12 శాతం జరగగా, పెద్దపల్లిలో అత్యల్పంగా 67.01శాతం. రామగుండంలో 68.71 శాతం పోలింగ్ నమోదైంది.

**జిల్లాలో 000శాతం పోలింగ్..**

జిల్లాలో ఈ ఎన్నికల్లో 7, 11, 727మంది ఓటర్లు ఉండగా 838 పోలింగ్ కేంద్రాల్లో మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో 00శాతం పోలింగ్ జరిగింది. పెద్దపల్లి నియోజకవర్గంలో 2,54,266 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,26,046, స్త్రీలు 1,28,212 ఇతరులు 8మంది ఉన్నారు. నియోజకవర్గంలో 67.01శాతంగా పోలింగ్ జరిగింది. రామగుండంలో 2,21,019 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,11,200మంది, స్త్రీలు 1,09,794, ఇతరులు 25 మంది ఉన్నారు. 68.71శాతం పోలింగ్ నమోదైంది. మం థని లో 2,36,442మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,16,707మంది, స్త్రీలు 1,19,716 మంది ఇతరులు 19మంది ఉన్నారు. 74.12 శాతం పోలింగ్ నమోదైంది. గతేడాదితో పోల్చితో జిల్లాలో ఓటింగ్ శాతం తగ్గింది.

**2018లోనూ మంథనిలోనే అత్యధికం..**

జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మంథని నియోకవర్గంలో అత్యధికంగా 85.14శాతం పోలిం గ్ నమోదైంది. ఆ తర్వాతి స్థానంలో పెద్దపల్లిలో 83.95శాతం, రామగుండంలో 71.75 శాతం పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లోనూ మంథనిలో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది.

**క్రమంగా పెరిగిన పోలింగ్ సరళి..**

పెద్దపల్లి జిల్లాలో పోలింగ్ సరళి ప్రతీ రెండు గంటలకు ఒకసారి పెరుగుతూ వచ్చింది. ఉదయం 7గంటల నుంచి 9 వరకు జరిగిన ఓటింగ్‌లో రామగుండం నియోజకవర్గంలో 9.10 శాతం, మంథనిలో 8.20 శాతం, పెద్దపల్లిలో 12 శాతం, 9గంటల నుంచి 11 వరకు జరిగిన పోలింగ్‌లో రామగుండంలో 17.36 శాతం కాగా, మంథనిలో 31.60 శాతం, పెద్దపల్లిలో 21.50శాతంగా రికార్డయింది. 11గంటల నుంచి ఒంటి గంట వరకు రామగుండంలో 38.79 శాతం, మంథనిలో 51.40శాతం, పెద్దపల్లిలో 39 శాతం, ఒంటి గంట నుంచి 3గంటల వరకు రామగుండంలో 49.36శాతం కాగా, మంథనిలో 68.15 శాతం, పెద్దపల్లిలో 55.00శాతం రికార్డయింది.సాయంత్రం 5గంటల వరకు జరిగిన పోలింగ్ పూర్తి స్థాయి పోలింగ్‌లో రామగుండం నియోజకవర్గంలో 67.21శాతం కాగా, మంథనిలో 74.12శాతంగా, పెద్దపల్లిలో 67.01.50శాతంగా నమోదయ్యింది.


ముత్తారం : ఓటు వేసేందుకు పారుపల్లికి కాలినడకన వస్తున్న శాత్రాజ్‌పల్లి గ్రామస్తులు

| నియోజకవర్గం | మొత్తం ఓటర్లు | పోలింగ్‌శాతం |
|---|---|---|
| పెద్దపల్లి | 2,54,266 | 67.01 |
| రామగుండం | 2,21,019 | 67.21 |
| మంథని | 2,36,442 | 74.12 |
| మొత్తం | 7,11,727 | 69.04 |